# కలెక్టరెట్ లో ఈ నెల 23 న ' మీ డబ్బు మీ హక్కు' ప్రత్యేక శిబిరం

ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమయిన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ' మీ డబ్బు – మీ హక్కు ' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23 న మెదక్ కలెక్టరేట్ లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గం.నుండి సాయంత్రం 4 గం.వరకు కొనసాగు తుందని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డిఎఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు నిర్వహిస్తున్నాయ న్నారు. శిబిరంలో ఆస్తులు క్లెయిమ్‌ల విధానంపై మార్గ నిర్దేశం చేస్తారన్నారు. బ్యాంకుల్లో డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 20:




ఆదివారం 21 డిసెంబర్ 2025 | పేజీలు : 10




# తూప్రాన్‌లో ఘనంగా అయుత చండీయాగ శోభాయాత్ర

## భక్తులతో వెల్లివిరిసిన అమ్మవారి మహోత్సవం

**తూప్రాన్ ప్రజా జ్యోతి డిసెంబర్ 20** తూప్రాన్ పట్టణంలో డిసెంబర్ 22న జరగనున్న అయుత చండీయాగాన్ని పురస్కరించుకొని శనివారం అమ్మవారి శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శృంగేరి, కంచి, పుష్పగిరి జగద్గురువుల ఆశీస్సులతో బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో వెంకటాపురంలోని శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమైన అమ్మవారి శోభాయాత్ర తూప్రాన్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. భక్తుల జయజయధ్వానాలు, ఆటపాటలు, కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నాదాలతో పట్టణం అంతా ఆధ్యాత్మిక శోభతో పరవశించింది. తూప్రాన్ పోలీసుల సమన్వయంతో శోభాయాత్ర శాంతియుతంగా, సవ్యంగా నిర్వహించబడింది. మహిళలు, యువకులు, వృద్ధులు సహా అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమ్మవారి కృపతో ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

# పదిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

## ఉపాధ్యాయులు అత్యవసరం అయితే తప్ప సెలవులు పెట్టొద్దు, ప్రధానోపాధ్యాయులు సెలవులు మంజూరు చేయొద్దు .. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ (ప్రజాజ్యోతి )** డిసెంబర్ 20: జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత గా ఉపాధ్యాయులు పనిచేయాలని, పదో తరగతి విద్యార్థులు బోధించే ఉపాధ్యాయులు సెలవులు పెట్టొద్దని, మండల విద్యాధికారులు అట్టి ఉపాధ్యాయులకు అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో విద్యాధికారులు ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయు లు ,ఎంఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి, ఏ ఎక్స్ ఎల్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులందరికీ సేలబస్ పూర్తి చేయాలని, ప్రతిరోజు క్లాసులకు హాజరయ్యేలా చూడాలని, హాజరు శాతం పెంచాలని, ఇకనుంచి ప్రతి రోజు 10వ తరగతి విద్యార్థుల హాజరు శాతాన్ని నేనే పరిశీలిస్తానని తెలియజేశారు. మొత్తం పదవ తరగతి లో ఉన్న విద్యార్థులని వారికి బోధించే ఉపాధ్యాయులు అడాప్ట్ చేసుకోవాలన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్ను ఇన్చార్జిగా నియమించాలన్నారు. వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థికి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క యాక్షన్ ప్లాన్ ను టీచర్ చేతిరాత ద్వారా తయారు చేయాలన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎన్ సి సి పరేడ్.

**అల్లాదుర్గం డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం . ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ కే, సత్యయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి పెరేడ్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకుడిగా అల్లదుర్గం పోలీస్ ప్రవీణ్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్తయ్య మాట్లాడుతూ ఎన్సిసి పెరేడ్ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ శారీరత దారుఢ్యం, మానసిక వికాసం, దేశభక్తి వంటి అంశాలు విద్యార్థులలో పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం లు వల్ల విద్యార్థులకు ఎంతో మేలని, విద్యార్థులు చదువు తో పాటు సమాజ సేవ అలవాటు చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తుకారం, నరసింహారెడ్డి, శ్యామరావు రవీందర్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ లు విద్యార్థులు పాల్గొన్నారు లు పాల్గొన్నారు

## మండల స్థాయి మాథ్స్ టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



**అల్లాదుర్గం డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి మ్యాచ్ చాలన్ టెస్ట్ పరీక్షలు జెడ్పి బిహెచ్ఎస్ అల్లాదుర్గం పాఠశాలలో శనివారం జరిగాయి ఈ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ టాలెంట్ నందు ఇంగ్లీష్ మీడియం నందు ప్రథమ స్థానంలో కే శివప్రియ జెడ్పి జిహెచ్ఎస్ అల్లాదుర్.... రెండవ స్థానము నందు నందకుమార్ జెడ్పిహెచ్ఎస్ ముస్లాపూర్ తృతీయ స్థానంలో హర్షవర్ధన్ జెడ్పి బిహెచ్ఎస్ అల్లాదుర్....... అదేవిధంగా తెలుగు మీడియం నందు ప్రథమ స్థానంలో బి రమ్య కేజీబీవీ అల్లాదుర్ ద్వితీయ స్థానంలో భవిత జడ్పిహెచ్ఎస్ గడి పెద్దాపూర్ తృతీయ స్థానంలో భవ్య శ్రీ జడ్పీ జి హెచ్ ఎస్ అల్లాదుర్ విద్యార్థులు ప్రతిభను కనబరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల గణిత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మ్యాథ్స్ ఫోరం అధ్యక్షులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు వేణుమాధవ్, వీరప్ప ,స్వప్న, సంజీవయ్య, శ్రీనివాసరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాడ్గే బాబా బోధనలు నేటి తరానికి ఆదర్శం రాజకీయాల్లో రజకులు ముందు వరుసలో ఉండాలి రజక సంఘం నాయకులు



**నారాయణఖేడ్ డిసెంబర్ 20( ప్రజా జ్యోతి)** గాడ్గే బాబా వర్ధంతి నారాయణఖేడ్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రజక ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. గాడ్గే బాబా వర్ధంతి పురస్కరించుకొని, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన రజక సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులైన వార్డు మెంబర్లు, ఉపసర్పంచులు, సర్పంచులకు వెంకటేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని శాస్త్రీనగర్ హనుమాన్ మందిరంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాడ్గే బాబా ఆశయాలు, ఆయన చేసిన సమాజ సేవ, పరిశుభ్రత, విద్య, సమానత్వంపై ఆయన ఇచ్చిన సందేశాలను సంఘ నాయకులు గుర్తుచేశారు. గాడ్గే బాబా బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికలలో విజయం సాధించిన రజక ప్రజాప్రతినిధులు సమాజ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా రజక సమాజంలో రాజకీయ చైతన్యం పెరగడమే కాకుండా, భవిష్యత్తులో మరింత మంది యువత రాజకీయాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర రజక సంఘం నాయకులు, సభ్యులు, రజక సమాజ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 20:** అనారోగ్య సమస్యలు ఉంటే తప్ప ఉపాధ్యాయులు సెలవులు పెట్టొద్దని, హెచ్ఎంలు ఎంఈఓ లు సెలవులు మంజూరు చేయొద్దని తెలిపారు. డ్రాప్ అవుట్ లేకుండా చూడాలన్నారు. పదవ తరగతి తర్వాత ఇంటర్ ఎక్కడ జాయిన్ అవుతారో..అని రిపోర్టు తయారు చేయాలన్నారు. పాఠశాలలోని వంట గదిలో ఎల్పిజి గ్యాస్ కోసం ప్రణాళికలు చేస్తున్నామ న్నారు. విద్యార్థులు తప్పనిసరిగా హ్యాండ్ వాష్ చేసుకునేలా చూడాలన్నారు. విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయుల దేనని ,అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో సమస్యలుంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పాఠశాలలో పోక్సో కమిటీలు ఏర్పాటు చేసి కిశోర బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. కేజీబీలలో ఖాళీలు పూర్తి చేయాలని కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలలో 100% రిజల్ట్ రాకపోతే చర్యలు తప్పవని వచ్చే విద్యా సంవత్సరానికి రెన్యువల్ ఉండదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. కొన్ని కేజీవీబీలలో ఉపాధ్యాయులు వారి మీద వారే ఫిర్యాదులు చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచకపోతే యాక్షన్ తీసుకొని, సామర్థ్యాలు పెంచిన ఉపాధ్యాయుల సత్కరిస్తామని వివరించారు. పీఎం శ్రీ,వివిధ పాఠశాలలో ఉపాధి హామీ ద్వారా పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. పీఎం శ్రీ పాఠశాలలో 5 స్టార్ రేటింగ్ కలిగిన పాఠశాలలను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందించారు.

## శ్రీ శ్రీ శ్రీ సద్గురు శ్రీ వర కొంకణం దాస్ మహారాజ్ 97వ ఉత్సవం



**కల్హే ర్. 20. డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని తుర్కపల్లి గ్రామంలో దైవ సంభూతుడైన మహా బోధకుడు శ్రీ శ్రీ శ్రీ సద్గురు శ్రీ వర కొంకణం దాస్ మహారాజ్ గారి 97వ జయంతి ఉత్సవాన్ని తుర్కాపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావుపేట్ సర్పంచ్ అంబటి రాజు, తుర్కాపల్లి సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, సీపీఐ నాయకులు చిరంజీవిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.కొంకణం దాస్ మహారాజ్ కమిటీ సభ్యులు కాంత రెడ్డి, సత్యనారాయణ, ఎక్స్ ఎంపీటీసీ దత్త గౌడ్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కొంకన మహారాజ్ గారికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవం సాఫీగా ముగిసింది.

## కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీలో చేరిన బోర్పైయోల్ల బాల్ రాజ్.(టెంట్ బాలు)శనివారం కాంగ్రెస్ పార్టీ వీడి మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి, మాజీ ఎంపిటిసి సంతోష్ సంతోష్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య,రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కృష్ణ, గంగయ్య,ప్రేమనందం,జీవ మాజీ వాడి మెంబర్ బుచ్చయ్య, పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.





# తూప్రాన్ పట్టణంలో ప్రజాబాట కార్యక్రమం విజయవంతం

## తూప్రాన్ ఏఈ వెంకటేష్

**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 20** తూప్రాన్ పట్టణంలో శనివారం ఉదయం తూప్రాన్ ఏఈ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ రైస్‌మిల్ డీటీఆర్ యార్డ్ పరిసరాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. యార్డ్‌లో పేరుకుపోయినచెత్తను తొలగించి, విద్యుత్ స్థంభాలు మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న తీగలును తొలగించారు. ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు ప్రజలకు భద్రతతో కూడిన వాతావరణం కల్పించబడింది. ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, స్థానికులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి. ప్రధానోపాధ్యాయులు సి. దావల్ రెడ్డి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మన్సన్ పల్లి గ్రామ సమతా ప్రవేట్ పాఠశాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రాంచేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శివ శంకర్, వార్డు మెంబర్లను పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు దావల్ రెడ్డి శుక్రవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ మనమందరం ఒక కుటుంబంలా ఉండి మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఏడుపాయలలో వాయిదా పడ్డవేలం





## 27 న మళ్ళీ వేలం ఈ ఓ చంద్ర శేఖర్

**మెదక్,పాపన్నపేట (ప్రజాజ్యోతి) డిసెంబర్ 20 :** తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం నందు శనివారం దేవస్థానం కార్యాలయంలో కార్య నిర్వాహణాధికారి చంద్ర శేఖర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి , ఆలయ ముఖ్య అర్చక రవికోటి శంకర్ శర్మ ఆధ్వర్యంలో దేవ స్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది మరియు టెండర్ దార్ల సమక్షంలో సీల్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించగా 1. దేవస్థానం వద్ద కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు, 2. దేవస్థానం వద్ద అమ్మవారి ఒడిబియ్యం పోగు చేసుకొను హక్కు, 3. దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు, 4. జాతరలో ఎంటర్టైన్మెంట్ అండ్ ఎగ్జిబిషన్ నిర్వహించుకునే వేలంలో సరైన పాటలు రానందున వేళమును వాయిదా వేయడం జరిగిందని. తిరిగి వేలం పాటలును 27 న నిర్వహించబడునని ఈఓ. చంద్రశేఖర్ తెలిపారు.

# శ్రీ సాయి చైతన్య పాఠశాల స్కూల్లో వార్షిక క్రీడోత్సవాలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటేశం, డాక్టర్ తేజస్విని హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ క్రీడోత్సవాల్లో విద్యార్థులు వివిధ క్రీడల్లో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతూ పిల్లలు చదువుల పట్ల ఆసక్తిగా ఉంటూ క్రీడాకు సంబంధించిన ఆటలు కూడా ముఖ్యమని అన్నారు. విద్యార్థులకు ఈ ఆట పోటీలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పాటు క్రమశిక్షణ ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మెలు చేస్తాయని అన్నారు. ఆటల వలన సహకారం నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని క్రమశిక్షణ వెలుబడుతుందని అన్నారు. ముఖ్య అతిథులు విద్యార్థుల , క్రీడల పట్ల ఉత్సాహాన్ని ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, “క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని అన్నారు . ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు కొంత సమయాన్ని క్రీడలకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్,భువనేశ్వర్ గౌడ్,శ్రీకర్ గౌడ్,అనిరుద్గౌడ్, రసజ్ఞ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఈటి మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు...




# హరిదాస్పూర్ అంగన్వాడి కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని హరిదాస్పూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శనివారం క్రిస్మస్ వేడుకలు జరిపారు. క్రిస్మస్ ప్రత్యేకతను అంగన్వాడి టీచర్ ఏసుమని పేరెంట్స్ లకు పిల్లలకు వివరించి పిల్లలను చక్కటి దూతలు,క్రిస్మస్ తాత వేశాధారణతో చిన్నారులు డాన్స్ చేశారు. ఆ తర్వాత అందరు స్వీట్ లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏసుమాణి, అంగన్వాడి చిన్నారులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు





# శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు

**జహీరాబాద్, డిసెంబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల పరిధిలోని శనివారం నాడు శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లా శనివారం ఆలయ హుండీ సుమారు 154 రోజుల కానుకలు లెక్కింపు చెయడం జరిగింది. హుండీ ఆదాయం 647172/- రూపాయలు లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ సంగారెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్ వి. రంగా రావు ఆలయ కార్య నిర్వహణాధికారి శివ రుద్రప్ప గ్రామ సర్పంచ్ దయానంద్ పటేల్ అధ్వర్యంలో లెక్కింపు చెశారు కార్యక్రమంలో మాజీ చైర్మన్ సోమలింగం పటేల్. రాచన్న, సంజీవు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి కొండాపూర్ సి.ఐ సుమన్ కుమార్.

**కొండాపూర్** ప్రజా జ్యోతి ముందస్తు అనుమతి ఉంటేనే న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలని కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యూ ఇయర్ వేడుకలకు ముందస్తు అనుమతులు తప్పనిసరని చెప్పారు. న్యూఇయర్ వేడుకలకు ఎంత మంది వస్తున్నారు? ఎన్ని టికెట్లు అమ్ముతున్నారో ముందే సమాచారమివ్వాలని తెలిపారు. అటు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా ప్రమాదాలు జరిగితే బాధ్యత ఈవెంట్ నిర్వాహకులదేనని చెప్పారు.




# వేల్దుర్తి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష





## విద్యార్థుల్లో గణిత నైపుణ్యాలను వెలికితీసిన తెలంగాణ గణిత వేదిక

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 20** తెలంగాణ గణిత వేదిక వెల్దుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 20, 2025న వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థుల గణిత ప్రతిభను వెలికితీసేలా ప్రశ్నపత్రాన్ని రూపకల్పన చేశారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొని పరీక్షను పర్యవేక్షించి, ఫలితాలను ప్రకటించారు.

విజేతల వివరాలు

**ఇంగ్లీష్ మీడియం:**

మొదటి బహుమతి : డి. శ్రీహర్షిత బండ పోసానిపల్లి,రెండవ బహుమతి మేఘన వేల్దుర్తి,మూడవ బహుమతి సాయి కుకునూర్,తెలుగు మీడియం మొదటి బహుమతి మానస కుకునూర్,రెండవ బహుమతి టి. రక్షిత మానేపల్లి,మూడవ బహుమతి ఏ నందిని మానేపల్లి.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యస్. నర్సింహా రెడ్డి, వెంకటస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. విజేతలను మండల విద్యాధికారి సీతారాం , వేల్దుర్తి స్కూల్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య అభినందించి, విద్యార్థులు గణితంలో మరింత ప్రావీణ్యం సాధించాలని ఆకాంక్షించారు.

# బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లను వేయాలని ఉద్యమం ఉధృతం

## డిసెంబర్ 22నుండి దశల వారి పోరాటం

## సీఐటీయూ కపత్రం విడుదల చేసిన నాయకులు



**జహీరాబాద్, డిసెంబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ మండలంలోని బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతం మహీంద్రా వెండర్ పార్కులో, బుచినెల్లి, బుర్దిపాడ్, తుమ్కుంట తడితే గ్రామాలకు వెళ్లే రోడ్లను వెంటనే కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 22నుండి దశల వారీగా ఉద్యమం ఉధృతం చేస్తా చేస్తున్నట్లు సీఐటీయూ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ తెలిపారు. ఈరోజు జహీరాబాద్ శ్రామిక్ భవన్ లో ఆందోళనను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో రోడ్లు గుంతల మయంగా మారడంతో కార్మికులు డ్యూటీకి వెళ్లేందుకు వచ్చి వెళుతున్న కార్మికులు ఇబ్బందులకు గురవు తున్నారని, ఇప్పటికే కొంతమంది కార్మికులు ప్రమాదాలకు గురై హాస్పిటల్ పాలయ్యారని ఈ విషయమై అనేకసార్లు విన్నవించిన సమస్య పరిష్కరించకపోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే కొత్త రోడ్లు వేయాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ డిమాండ్ చేశారు. టీజీఐఐసీ పరిధిలోకి వచ్చే ఈ మహీంద్రా వెండర్ పార్కులో అనేక రకాల పరిశ్రమలు ఉన్నాయని వేల మంది కార్మికులు రోజు వారిగా డ్యూటీలకు వస్తూ వెళ్తూ ఉంటారని ఫస్ట్ షిఫ్టు వచ్చే కార్మికులు సెకండ్ షిఫ్ట్ అయ్యి వెళ్లే కార్మికులు నైట్ షిఫ్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో కింద పడి కార్మికులు ప్రమాదాలకు గురై హాస్పిటల్ లో పాలవుతున్నారని అయినా టీజీఐఐసి అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం సరైనది కాదని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య కొన్ని వేల మందిదీ అయినా కూడా పట్టించుకోకపోవడం దారుణమని, తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సీఐటీయూ ప్రధాన కార్యదర్శులు, నాయకులు మహేశ్వర్, రవి, వహబొద్దీన్, నారాయణ, ఉమా, ఇస్మాయిల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో పార్టీలో చేరిన బోయిల్ల బాల్రాజ్.



కొండాపూర్ ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీలో చేరిన బోయిల్ల బాల్ రాజ్.(టెంట్ బాలు)శనివారం కాంగ్రెస్ పార్టీ వీడి మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్రళ్ల రవి, మాజీ ఎంపిటిసి సంతోష్ సంతోష్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య,రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కృష్ణ, గంగయ్య, ప్రేమనందం, జీవ మాజీ వాడి మెంబర్ బుచ్చయ్య, పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.



## మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

### జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్

జహీరాబాద్, డిసెంబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్ ) మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పాఠశాలలో కోహిర్ మండల విద్యాధికారి శ్రీ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో కోహిర్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులు, పీచేర్యాగడి ఉన్నత పాఠశాల విద్యార్థులు, దిగ్వల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. టాలెంట్ ఇంచార్జి వలి, ఉపాధ్యాయులు అశ్విని, శారద, హీరమణి పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ స్థానం గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థి నానేశ్వర్, ద్వితీయ స్థానం బాలికల ఉన్నత పాఠశాలను విద్యార్థి సయ్యదా జోహ జువేరియా, తెలుగు మీడియం నుండి ప్రథమ స్థానం గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థి వంశీ ద్వితీయ స్థానం దిగ్వాల్ ఉన్నత పాఠశాల విద్యార్థి భవాని వచ్చారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## చట్టాలపై పిల్లలకు అవగాహన సదస్సు భవిష్యత్తుకు భరోసా కావాలి ఎస్ ఐ కోటేశ్వరరావు సర్పంచ్ కృష్ణ




నారాయణఖేడ్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని మయి కోడ్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల రక్షణ, భద్రత అంశాల(బాల్య వివాహాలు, బాలల పైన లైంగిక వేదింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకర్మిక నిర్మూలన, ఫైర్ సేఫ్టీ, విపత్తుల నుండి జాగ్రత్త సైబర్ క్రైమ్, సైబర్ బిల్లింగ్, పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పి యం స్కూల్ యం పి యు పి ఎస్ మయికోడ్ పాఠశాలలో పిల్లల రక్షణ, భద్రత అంశాల(బాల్య వివాహాలు, బాలల పైన లైంగిక వేదింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకర్మిక నిర్మూలన, ఫైర్ సేఫ్టీ, విపత్తుల నుండి జాగ్రత్త సైబర్ క్రైమ్, సైబర్ బిల్లింగ్, పైన అవగాహనా కార్యక్రమంలో ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్,ఎస్ ఐ కోటేశ్వర్ రావ్,గ్రామ సర్పంచ్ క్రిష్ణ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు ఎస్. విట్టల్, నాశముక్తు భారత్ అభియాన్ కోఆర్డినేటర్ ఉమేరా పలువురు ఈ అవగాహన సదస్సులో మాట్లాడుతూ....విద్యార్థులు ప్రాథమిక చట్టాలపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని ఈ అవగాహన సదస్సు విద్యార్థుల జీవితాలకు భరోసా కావాలని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నేరాలు చేయడానికి జంకుతారని అన్నారు.విద్యార్థులకు శక్తి యాప్, పోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులపై సెల్‌ఫోన్, సోషల్ మీడియా ప్రభావంపై ఆయన వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్బర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మాజీ చైర్మన్

మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 20:మెదక్ పట్టణంలో స్థానిక గుల్షన్ క్లబ్ ఆవరణలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను శనివారం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉద్దేశించి ప్రసంగించారు. కబడ్డీ పోటీల్లో మెలకువలను క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు , టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు మేడిశెట్టి శ్యామ్ రావు, మరియు స్థానిక వ్యాయామ ఉపాధ్యాయు లు క్రీడాకారులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలి ఎంపి రఘునందన్ రావు

### ఎంపీ ని కలిసిన సర్పంచ్ దయాకర్ గౌడ్



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 20 : గ్రామ అభివృద్ధికి సహకరించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ కోరారు. శనివారం నాడు మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. సర్పంచ్ దయాకర్ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ గుండు నాని లను ఎంపీ రఘునందన్ రావు శాలువా కప్పి అభినందించారు. గ్రామ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామానికి నూతన పాలక వర్గం మంచి పనులు చేసి పేరు ప్రతిష్ట లు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# కల్హేర్ మండల ఉపసర్పంచ్గా పెరుమాండ్ల మహేష్ ఎన్నిక

### ఎన్నికల అధికారి మహేశ్వర్ రావు

కల్హే ర్. 20. డిసెంబర్ట ప్రజా జ్యోతి... సంగారెడ్డి జిల్లా కల్హే ర్ మండల కేంద్రమైన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సమన్వయ లోపంతో కొంత జాప్యం జరిగింది. సీనియర్ నాయకుల అనునాయులను బుజ్జగింపులో కొంత ఆలస్యం జరిగినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12 వార్డు సభ్యులకు 11 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ఉపసర్పంచ్ ఆశావాహులు అధికంగా ఉండటంతో పోట పోటీ పెరిగింది. ఈ క్రమంలో



ఏకాభిప్రాయం కుదరక ఎన్నిక వాయిదా పడింది. ఈ ఎన్నిక తిరిగి శనివారం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు.హైడ్రామా అనంతరం ఉపసర్పంచ్గా పెరుమాండ్ల మహేష్ ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. పెరుమళ్ళ మహేష్ కల్హే ర్ ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారని ఎంపీడీవో మహేశ్వర రావు నియామత పత్రాన్ని అందజేశారు . కల్హే ర్. ఉప సర్పంచ్ గా ఎన్నికైన పెరమళ్ళ మహేష్ మాట్లాడుతూ తనవంతు కృషి పట్టుదల అందరితో కలిసి కట్టుగా గ్రామ అభివృద్ధి కొరకు మరియు తాగునీటి.రోడ్డు సౌకర్యాలను పారిశుద్ధ్య పనులను పచ్చని చెట్లను . పెంచడం.వంటి కార్యక్రమాలను గ్రామ ప్రజల సౌకర్యార్థం అందరి సహాయ సహకారాలతో చేపడతానని తెలిపారు